بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ     نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 21.08.2015 (Telugu)

**మన ప్రియమైన దేవుని, రసూలె మఖ్బూల్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ హృదయమును జయిచుంటయే ఈ సభల ముఖ్య ఉద్దేశము, బైఅత్ ఉద్దేశము కూడ ఇదేనని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తెలిపిరి. మనము హృదయపూర్వకముగా వారిపై దురూద్ పంపినప్పుడు హృదయమును ప్రేమ జయించును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 21.08.2015 తేదీన హదీఖతుల్ మహ్దీ - హంపషైర్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

నేడు జుమా తరువాత వార్షిక సభ అధికారికంగా ప్రారంభమగును. అనగా సభ కార్యక్రమము ప్రకారము మొదటి సెషన్ మొదలగును. కాని జుమాకు కూడ ఒక ప్రాముఖ్యత గలదను విషయమును గుర్తుంచుకోవలెను. కనుక దీని ప్రాముఖ్యతను గుర్తించుకొంటూ దీని హక్కును కూడ చెల్లించుటకు కృషి చేయవలెను. నేడు సభ జరుగుచున్నందున దీని హక్కు చెల్లించుటకు లేదా హక్కు చెల్లించు మధ్యలో సభ విజయవంతమగుటకు దుఆలు కూడ చేయగలరు.

జుమా ప్రాముఖ్యత గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హదీసులో గలదు. రోజులలో ఉత్తమమైన రోజు శుక్రవారము. ఈ రోజు నాపై చాలా అధికముగా దురూద్ పంపగలరు. ఎందుకనగా ఇదే రోజు మీ దురూద్ నా ముందు ప్రవేశపెట్టబడును. మరల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. విశ్వాసుడు చేయు ప్రార్థనను అల్లాహ్ తఆలా ఆమోదించు ఒక ఘడియ ఈ రోజులో వచ్చును. ఇది చాలా చిన్న ఘడియ అని వారనిరి. ఇది జుమా ప్రాముఖ్యత. నేటి ప్రార్థన, ఖుత్బా కూడ జుమా ప్రార్థనలో ఒక భాగమైనందున మనము నేడు ఖుత్బా వినేటప్పుడు దుఆలలో అన్నిటికంటే ముఖ్యమైన దుఆ దురూద్‌ను చదవవలెను. చాలా గమనించుచు దరూద్ చదవవలెను. *అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్* అని చదివినప్పుడు మనమీ ఆలోచన, భావముతో చదవవలెను. ఓ అల్లాహ్! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావనకు ఖ్యాతి కలిగించి, వారి అందమైన సందేశము, బోధనకు సఫలము, విజయమునందించుము. వారి సమాజమునకు నిర్ణయించిన బహుమానములలో భాగస్వామ్యము కల్పించుము. తరువాత మనము *అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్* అని చదివినప్పుడు మనమీ ఆలోచన, భావముతో చదవవలెను. ఓ అల్లాహ్! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నిర్ణయించిన గౌరవము, గొప్పదనము, మహత్వమును స్థిరపరచి, శత్రువును ఓడించి మేము దానిని తిలకించు, భాగస్వామ్యము పొందుటకు అనుగ్రహించుము. మనము ఈ విజయ దృశ్యములను చూచినప్పుడు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా చేయబడు ప్రతి కుట్ర, మోసము శత్రువుపైనే పడుగాక!. మనమందరము కలిసి ఐక్యముగా ఈ దుఆ చేసినప్పుడు నిశ్చయముగా ఈ దుఆ అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదము పొందును, మర్యాదతో చూడబడును, దాని ఆమోదముతో మేము ప్రయోజనము కూడ పొందెదము. దాని ద్వారా కొనసాగు ప్రయోజనములో భాగస్వాములగుదుము. వారిని విశ్వసించేవారి దుఆలు వారికి ప్రవేశపెట్టబడును, వారికి దురూద్ అందించబడును. తద్వారా వారి దుఆల శుభము మనకు కూడ లభించును. ఇలా శుభముల పరంపర మొదలగును. మన ప్రియమైన దేవుని, రసూలె మఖ్బూల్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ హృదయమును

జయించుటయే ఈ సభల ముఖ్య ఉద్దేశము, బైఅత్ ఉద్దేశము కూడ ఇదేనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. మనము హృదయపూర్వకముగా వారిపై దురూద్ పంపినప్పుడు హృదయమును ప్రేమ జయించును. ఇది అల్లాహ్ తఆలా ఆదేశము కూడ. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపిన ఆదర్శము ప్రకారము తమ స్థితులను కూడ మార్చుకొనుటకు ప్రయత్నించుము. వారి ప్రేమ వలన, వారిపై దురూద్ పంపడం, వారిని అనుసరించినందున అల్లాహ్ తఆలా ప్రేమ కూడ పొందుటకు కారణమగును.

అల్లాహ్ తఆలా మనందరిని కరుణించుటకు, వ్యితిరేకుల కుట్రలను వారిపైనే త్రిప్పివేయుటకు జుమా సమయములో, జుమా తరువాత కూడ, ఇతర రోజులలో కూడ ఒక శ్రద్ధతో దురూద్, దైవ స్మరణలో ప్రతి క్షణం గడుపుటకు ప్రయత్నించవలెను. ప్రజా హక్కుల గొప్ప ఉదాహరణలు కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శములో కనిపించును. దానిని ఆచరించుటకు కూడ మనము ప్రయత్నించవలెను.

పరస్పరము ప్రేమానురగ, ఆప్యాయ భావములతో జీవితము గడుపుట విశ్వాసుల గుర్తింపు అని అల్లాహ్ తఆలా తెలిపెను. ఇందులో కూడ మనకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము కనిపించును. عَزِيزٌ عَلَيْهِ مَا عَنِتُّمْ అనగా మీకు బాధ కలుగుట అతను భరించలేడని అల్లాహ్ తఆలా కూడ ఆ దృశ్యమును తెలిపెను. విశ్వాసులతో వారికి గల ప్రేమ వలన విశ్వాసులకు కొంచమైనా బాధ కలుగుటను వారు భరించేవారు కాదు. విశ్వాసులకు కలిగే కొద్ది బాధ కూడ వారికి వ్యాకులత కలిగించేది. ఒకరి బాధ మరొకరిని వ్యాకులతకు గురి చేయాలను ఈ ఆదర్శము మన ముందు గలదు. స్వచ్ఛమైన రీతిలో పరస్పరము ప్రేమానురాగ భావములు యున్నప్పుడే ఇది సాధ్యమగును.

జమాఅత్‌లో సోదరభావ సంబంధములు బలపడుట కూడ సభల నిర్వహణల ఉద్దేశములలో ఒక ఉద్దేశమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఒకరు మరొకరి మనోభావాలను గౌరవించుచు నిస్వార్థముగా ఒకరు మరొకరి కొరకు త్యాగము చేసినప్పుడే సోదరభావ సంబంధములు బలపడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ సభలలో మనతో ఆశించిన సంస్కరణ ప్రమాణములు ఇంకా మనము పొందలేకుంటిమి. విశ్వాసపరంగా గట్టిదనము వచ్చినను త్యాగ ఉత్సాహము లేకుండెను. సమాజ ప్రభావము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌లో పుట్టించ గోరిన ప్రజా హక్కులు, ప్రేమానురాగ, సోదరభావ ఆచరణాత్మక ప్రమాణము ఏర్పడలేదు. సభలో ఒకరు మరొకరి భావములను గౌరవించలేదని, కొందరు తమ విశ్రాంతికి ఇతరుల విశ్రాంతిపై ప్రధాన్యతనిచ్చుకున్నారని ఫిర్యాదులు వారికి అందినప్పుడు వారు తీవ్ర అసంతృప్తికి లోనైరి. ఈ అసంతృప్తి వలన ఒక సం॥ సభ కూడ నిర్వహించలేదు. ఒక వ్యక్తి తన విశ్రాంతిపై తమ సోదరుని విశ్రాంతికి వీలైనంత వరకు ప్రాధాన్యత ఇవ్వనిచో ఒక వ్యక్తి విశ్వాసము చక్కబడదని నేను నిజముగా చెప్పుచున్నాని వారనిరి.

తమ జమాఅత్ సభ్యులలో సోదరభావము, ప్రేమానురాగము చూచుటకు ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హృదయపూర్వక భావములు. నన్ను విశ్వసించువారు ఒకరి బాధలను మరొకరు ఎందుకు అర్థము చేసుకోరని వారు వ్యాకులత చెందేవారు. సభకు హాజరయ్యేవారు సభ ఉద్దేశమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను కలిగించుంకుంటూ పరస్పరము కూడ ప్రేమానురాగము, ఆప్యాయత, సోదరభావమును పెంచుకోవలెను. సభ ఉద్దేశము, సభలో పాల్గొనువారిలో ఏర్పడు లేదా ఏర్పడవలసిన విషయమును వారొక చోట ఇట్లు తెలిపిరి.

సాధ్యమైనంత వరకు మిత్రులందరు ఈ దైవ విషయములను వినుటకు, ప్రార్థనలో పాల్గొనుటకు ఈ తేదీలో రావలెను. విశ్వాసము, నమ్మకము, జ్ఞానమును పెంపొందించుటకు కారణమగు విషయములను సాధ్యమైనంత వరకు ఇందులో వినిపించబడును. ఆ మిత్రుల కొరకు ప్రత్యేక దుఆ చేయబడును, ప్రత్యేక శ్రద్ధ చూపబడును, అల్లాహ్ తఆలా వారిని తన వైపు ఆకర్షించుటకు, తన కొరకు ఆమోదించుటకు, వారిలో ప్రత్యేక పవిత్రత కలిగించుటకు

అపారదయామయుడైన అల్లాహ్ తఆలా సన్నిధిలో ప్రార్థన చేయబడును. మరో తాత్కాలిక ప్రయోజనము ఈ సభల ద్వారా కలుగునదేమనగా ప్రతి సం॥ ప్రవేశించు క్రొత్త సోదరులు నిర్ణీత తేదీలలో హాజరై తమ పాత సోదరులతో పరిచయమగుదురు. తద్వారా పరస్పరము పరిచయము, సోదరభావ సంబంధము ప్రగతి చెందును. సోదరులందనిరి ఆధ్యాత్మికముగా ఏకము చేయుటకు, వారి మధ్య గల దూరమును, దాంబికమును తొలగించుటకు వైభవోపేతుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రయత్నించబడును. ఈ ఆధ్యాత్మిక సభలలో ఇంకా ఇతర అనేక ఆధ్యాత్మిక లాభములు కలుగును. ఇన్షాఅల్లాహ్. అవి సమయానుకూలముగా తెలియును.

మనము ఈ రోజులలో సభ ఉద్దేశమును పూర్తి చేయాలని మనలోని ప్రతి ఒక్కరు శ్రద్ధ కలిగించవలెను. ప్రాపంచిక జాతరల వలె దీనిని భావించకూడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట సూచించిరి. మన దృష్టి ఈ రోజులలో దైవ సూక్తులను వినుట వైపు యుండవలెనని ఈ పంక్తితో స్పష్టమగును. పరస్పరము గుంపులుగా ఏర్పడి అనవసర మాటలలో సమయము వృధా చేయకూడదు. తమ సమయమును బజారులలో గడిపి వృధా చేయకూడదు. సభ తరువాత మిగిలిన తమ సమయమును ధార్మిక విషయములలో, దైవ స్మరణలో గడుపవలెను లేదా ఇతర కార్యక్రమములను తిలకించవలెను. అటూ ఇటూ తిరుగుచు, బజారులలో సమయము గడిపే బదులు అధికారికంగా ఇంకా కొన్ని ఇతర ఏర్పాటైన వాటిని సందర్శించవలెను. వాటి వలన మానవుని విశ్వాసము, నమ్మకము పెరుగును. ఉదా॥ ఇక్కడ నిర్వహకులు చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేసినారు. జమాఅత్ గురించి ఇదొక చరిత్ర. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాటలను అల్లాహ్ తఆలా ఏ విధముగా పూర్తి చేయుచున్నాడో, వారితో చేయబడిన వాగ్దానములను ఎలా పూర్తి చేయుచున్నాడో, జమాఅత్ పరిచయము, ప్రచారము ఎలా ప్రపంచములో వ్యాపించుచున్నదో చూచి అల్లాహ్ తఆలా శుభములను గుర్తు చేసుకోవలెను. అక్కడ జమాఅత్ అమరుల చిత్రములు కూడ గలవు. వాటిని చూచి వారి స్థాయి పెరుగుదలకు, తమ విశ్వాస గట్టిదనము కొరకు, వారి కటుంబములు, జమాఅత్ సభ్యుల కొరకు దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా ప్రతి చోట శత్రువుల నష్టము నుండి జమాఅత్‌ను రక్షించుగాక.

ఇంకా ప్రచురణ విభాగము ద్వారా ఒక ప్రదర్శన శాల గలదు. ఈ సం॥ ప్రచురించిన పుస్తకములు, ఇతర లిటరేచర్‌ను చూడగలరు, స్థోమతగల వారు కొనుగోలు చేయగలరు. గత లిటరేచర్ లేని వారు కూడ పొందుటకు ప్రయత్నించగలరు. రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ పత్రిక ద్వార కూడ ఈ సారి పెద్ద శిబిరం ఏర్పాటైనది. ఈ సారి ఈసా శవ వస్త్ర ప్రదర్శన గురించి మంచి విజ్ఞాన ప్రదర్శన కూడ గలదు. దానిని కూడ చూడగలరు. దానిని చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యము బహిర్గతమగును. దీని ద్వారా తమ విశ్వాసమును దృఢపరచుకోవలెను. సభ అసలు కార్యక్రమము తరువాత వివిధ భాషలలో కార్యక్రమములు జరుగును. కనుక లబ్ధి పొందగలిగిన వారు పొందవచ్చును. సభ అసలు కార్యక్రమము తరువాత పరస్పరము పరిచయము చేసుకోవలెను. మా భాషలు వేరైనను మేము వివిధ జాతుల అహ్మదీయులను కలిసినప్పుడు సంజ్ఞల భాషతోనే ప్రేమానురాగ భావములు కలుగును, పెరుగును, వాటిని మేము మాటలలో వర్ణించలేమని క్రొత్తగా వచ్చిన అహ్మదీయులు సభ తరువాత అభిప్రాయపడుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లు పరస్పరము ప్రేమానురాగ, పరిచయ బంధము ప్రగతి చెంది ఆధ్యాత్మికముగా ఏకమై, దూరము, అపరిచితము, దాంబికమును తొలగించుటకు ప్రయత్నము జరుగును. ఇందుకు దుఆ చేయబడును. నిస్వార్థముగా ఒకరు మరొకరి కొరకు దుఆ చేయుట ఒక మనోహర దృశ్యమును సృష్టించును. దీని ఉదాహరణ కేవలము మన సభలలోనే కనిపించును. ప్రతి ఒక్కరు ఈ బంధమును, పరిచయమును పెంచుకొనుటకు కృషి చేయవలెను. ఈ బంధము కేవలము అల్లాహ్ కొరకే యుండవలెను. ఇంకా అనేక ఆధ్యాత్మిక ప్రయోజనములు, లాభములు కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాధారణముగా ప్రస్తావించిరి. మనము ఆలోచించగలిగినా ఆలోచించకున్నా ఆయా ఆధ్యాత్మిక ప్రయోజనములు, లాభములు కలుగవలెనని కూడ

ప్రతి ఒక్కరు కృషి, దుఆ చేయవలెను. నన్ను విశ్వసించేవారికి ఈ ఈ లాభములు కలుగవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరిరి. కనుక ఇందు కొరకు దుఆ, ప్రయత్నము చేయవలెను. విధేయతతో ఈ కార్యక్రమములన్నిటిని వినవలెను. లేనిచో మీరు ఇంత పెద్ద ఖర్చు చేసి ఇక్కడికి రావడం లేదా జమాఅత్ ఇంత ఎక్కువ ఖర్చు చేసి సభ నిర్వహించడం నిష్ప్రయోజనమగును.

వచ్చే అతిథులు, సభలో పాల్గొనువారందరు సభలో పాల్గొను ఉద్దేశమును దృష్టియందుంచుకోవలెను. అత్యధికముగా ప్రయోజనము పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా తామందరిని ఇందుకు అనుగ్రహించుగాక! నిర్వహకులతో పూర్తిగా సహకరించవలెనని ఏర్పాట్ల గురించి కూడ విషయములు చెప్పదలచితిని. వ్యవస్థ మీ సేవ కొరకు, మీ లాభము కొరకే. సహకరించినచో వ్యవస్థ మంచిగా నడుచును. సభా ప్రాంగణములో కూర్చొనుట గురించి స్త్రీ, పురుషులు, బాలింతల కొరకు గల సూచనలు, భోజన శాలల సమయములు, ఒక క్రమ పద్ధతిలో భుజించుట గురించి గల సూచనలను పాటించవలెను. అనారోగ్యము వలన, పిల్లలు గల తల్లులు సమయము రాలేకపోయినచో భోజనశాలలో తరువాత రావలసి యుండును. కనుక నిర్వహకులు ఎల్లప్పుడు అక్కడ కొంత ఆహారము ఏర్పాటు చేయవలెను. ఎందుకంటే తరువాత బజారు మూసివేయబడును. కాని అతిథులు సభ కార్యక్రమములతో పూర్తిగా లబ్ధి పొందవలను. కొంత అనుమతి లభించినదని నిర్వహకులను ఇబ్బంది పెట్టకూడదు. పిల్లలు గల తల్లులు తమ పిల్లల కొరకు తమ వెంట ఏమైనా తీసుకొచ్చుకొని విడిగా వెళ్ళి తినిపించుటకు ప్రయత్నించవలెను. వారి సభ ప్రాంగణములు కూడ విడిగా యున్నవి.

ఇదే విధముగా ట్రాఫిక్ నిర్వహకులతో కూడ పూర్తిగా సహకరించవలెను. సెక్యూరిటి నిర్వహకులకు కూడ అన్నివిధాలా సహకరించవలెను. మన పెద్ద సెక్యూరిటి నిర్వహణలో భాగంగా ప్రతి అహ్మదీ తన కుడి, ఎడమ జాగ్రత్తగా గమనించుచుండవలెను. ప్రపంచ స్థితులు కూడ ఇటులనే యున్నవి. జమాఅత్ ప్రగతి వలన ఈర్ష్య పడువారి కుట్రలు వేగమై, అధికమైనవి. కనుక ఇటువైపు దృష్టి సారించవలెను. ఇంతకు ముందు నేను చెప్పినట్లు అన్నిటికంటే ఎక్కువ ఈర్ష్య పడువారి ఈర్ష్య, శత్రువుల కుట్ర నుండి సురక్షితముగా యుండుటకు అధికముగా దుఆలు చేయుము. అల్లాహ్ తఆలా అన్ని విధాలా ఈ సభను విజయవంతము చేయుగాక! సభ కార్యక్రమము కూడ అందరికి ఇవ్వబడినది. దానిపై వ్రాసిన ఇతర సూచనలను కూడ పాటించవలెను.

గౌ॥ ఇక్రాముల్లాహ్ తండ్రి గౌ॥ కరీముల్లాహ్ ఆఫ్ తోస్న షరీఫ్, దేరా ఘాజీని వ్యతిరేకులు 19 అగస్టు 2015 తేదీన హతమార్చిరని ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ తెలిపి, వారి సద్గుణములను, సేవలను ప్రస్తావించిరి. వారి బంధుమిత్రులకు మంచి సహనము అందించాలని దుఆ చేయగలరని పిలుపునిచ్చిరి.

వకీలె తస్నీఫ్ తహ్రీకె జదీద్ రబ్వాగా సేవలందించుచున్న ప్రొఫెసర్ చౌధ్రి ముహమ్మద్ అలీ గారు 14 అగస్టు 2015 తేదీన మృతి చెందిరని హుజూర్ తెలిపిరి. వారు క్రీ.శ.1917 సం॥లో జన్మించిరి. వారి సుదీర్ఘ సేవలను ప్రస్తావించి, వారి క్షమాపణ, స్థాయి పెరుగుదల కొరకు దుఆ చేయగలరని పిలుపునిచ్చిరి. వీరి వంటి విశ్వసనీయులు, ఖిలాఫత్ ప్రేమికులను అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు సదా అందించుగాక! జుమా తరువాత వీరిరువురి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని హుజూర్ ప్రకటించిరి. ✡✡✡

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................